ఎన్.ఏ.డి. సివిల్ ఎంప్లాయిస్
కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.,

ESTD 1956

రి. నెం. బి-1152, విశాఖపట్నం-530009.

సర్క్యులర్ నెం. 05/2025

సొసైటీ సభ్యులు యావన్మందికి పాలకమండలి తరుపున తెలియజేయునది ఏమనగా...

మన NAD CE పాలకవర్గం ఎన్నికైన నాటి నుంచి అధిక ఖర్చులను తగ్గించి సభ్యులకు ఆర్ధిక మేలు చేకూరేలా ఎటువంటి మంచి చర్యలు చేపడుతుందో మీ అందరికీ తెలిసిన విషయమే. సొసైటీలో ఎన్నడూ లేని విధంగా అత్యంత పారదర్శకంగా ప్రస్తుత మన పాలకవర్గం సభ్యుల యొక్క మన్ననలను అందుకుంటుందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం.

ప్రస్తుత మన పాలకవర్గం ఎన్నికైన కొద్ది నెలలలోనే మన సొసైటీ వర్కింగ్ క్యాపిటల్ రూ॥లు 27 కోట్లు ండి రూ॥లు 35 కోట్లుకు పెరగడం జరిగినదని తెలియజేస్తున్నాం. మన సొసైటీ నందు ఉన్న ప్రస్తుత ఫిక్స్‌డ్ డిపాజిట్ దారులను కొన్ని అదృశ్య శక్తులు తప్పుదుత్రోవ పట్టిస్తూ మన సొసైటీ మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ పెట్టుబడులను ఉపసంహరించుకునేలా చేస్తున్నారు. ప్రస్తుత మన పాలకవర్గం, మన సొసైటీ గురించి సభ్యులకు మంచిని వివరిస్తూ, సుమారు 4 కోట్లు రూపాయలు పెట్టుబడులను తీసుకురావడం జరిగింది. ఇటీవలి కాలంలో మన డిపో నందు భర్తీ అయిన కార్మికులు సొసైటీ నందు మెంబర్లుగా చేరడం వలన వారి ఆర్ధిక అవసరాలకై లోన్స్ మంజూరు చేయుటకు,ఫిక్స్‌డ్ డిపాజిట్లను పెంచుకోవలసిన అవసరం ఉండగా కొంతమంది తమ స్వార్ధ రాజకీయాల కోసం సొసైటీకి వచ్చే ఫిక్స్‌డ్ డిపాజిట్లను రానివ్వకుండా కుతంత్రాలను చేస్తూ మన సొసైటీ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రయత్నం చేస్తున్నారు. సభ్యుల లోన్స్ నిమిత్తం ఇప్పటికే DCCB నుంచి 8 కోట్లు రూపాయలను 9.25% వడ్డీకి తీసుకురావడం జరిగింది. మన సొసైటీ వర్కింగ్ క్యాపిటల్ (టర్నోవర్) పెరుగుతున్నందున సభ్యుల లోన్స్ నిమిత్తం ఈ రుణాన్ని 8 కోట్లు నుండి 12 కోట్లుకుపెంచుతూ 9.25% వడ్డీకి DCCB వారి నుండి తీసుకొనుటకు పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్న పిదప ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా DCCB వారికి తెలియజేసి, వారు సొసైటీని సందర్శించి సొసైటీ యొక్క ఆర్ధిక లావాదేవీలు పరిశీలించి MT. Loans మరియు Emergency Loans నిమిత్తం తేది:21-05-2025 న 4 కోట్లు మంజూరు చేయడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాము. 9.25% వడ్డీకి రుణాలను తీసుకువచ్చి 99% వడ్డీకి సభ్యులకు రుణాలను ఇవ్వడం వలన 0.74% మార్జిన్‌తో వచ్చే లాభాలు సభ్యులకు చెల్లిస్తున్నాం. ఇదే కనుక ఫిక్స్‌డ్ డిపాజిట్ దారులను పెంచుకుంటే వారికి ఇచ్చే వడ్డీ 8.50% మాత్రమే కాబట్టి 9.99% వడ్డీతో వచ్చే రుణాలకు మధ్య వ్యత్యాసం 1.49% మార్జిన్ లాభాలను సభ్యులకే చెల్లించగలం. ఫిక్స్‌డ్ డిపాజిట్లు పెరగడం వలన సభ్యులకే లాభం ఎక్కువ చేకూరుతుందన్న విషయం తెలిసినప్పటికీ, కొంతమంది స్వార్ధపరులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వారికి సొసైటీ పాలకవర్గం నుంచి విన్నపం, దయచేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ దారులకు తప్పుడు సమాచారాలు ఇవ్వకుండా, వీలైతే మన సొసైటీ గురించి మంచిని వివరిస్తూ సభ్యుల యొక్క మిగులు ధనాన్ని సొసైటీలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు పెట్టమని తెలియజేయండి. దీని ద్వారా సొసైటీ అభివృద్ధి చెందుతుంది గనుక సభ్యులందరికీ ఆర్ధిక లాభం చేకూరుతుందని తెలియజేస్తున్నాం.

ఇట్లు

పాలకవర్గం తరుపున

తేది : 27-05-2025

విశాఖపట్నం.

కార్యదర్శి

కె. అప్పలరాజు

అధ్యక్షులు

కె. సూర్రెడ్డి

THE NAVAL ARMAMENT DEPOT CIVIL EMPLOYEES CO-OPERATIVE SOCIETY LTD.

ESTD 1956

Reg. No. B-1152, VISAKHAPATNAM -530009.

Circular No. 05/2025

ON BEHALF OF THE MANAGING COMMITTEE, IT IS HEREBY INFORMED TO ALL THE MEMBERS OF THE SOCIETY..."

Since the election of our NAD CE governing body, it is well known to everyone that we have taken significant steps to reduce unnecessary expenses and bring financial benefits to the members. We are happy to inform you that the current governing body is receiving appreciation for maintaining an unprecedented level of transparency in our society.

We would like to inform you that, within a few months of assuming office, our society's working capital has increased from Rs. 27 crores to Rs. 35 crores. Unfortunately, certain invisible forces are misleading our existing fixed deposit holders with false allegations against the society, urging them to withdraw their investments. In response to this, the current governing body has taken proactive steps to communicate the positive aspects of the society to members and successfully brought in around Rs. 4 crores in new investments. Recently, workers who have been appointed in our depot have joined as members of the society. To fulfill their financial needs through loans, there is now a greater need to increase fixed deposits However, some individuals, driven by selfish political motives, are attempting to prevent fixed deposits from coming into the society, thereby posing a threat to the society's very existence. For the purpose of issuing loans to members, we have already secured Rs. 8 crores from DCCB at an interest rate of 9.25%. As our society's working capital (turnover) is increasing, the board has decided in a meeting to enhance the loan amount from Rs. 8 crores to Rs. 12 crores at the same 9.25% interest rate. This was officially communicated to DCCB, following which they visited our society, reviewed the financial transactions, and sanctioned Rs. 4 crores on 21-05-2025 for MT Loans and Emergency Loans. We are currently providing loans to members at 9.99% interest after obtaining them at 9.25%, resulting in a 0.74% margin. If fixed deposits increase, as we offer only 8.50% interest on them, the margin between this and the 9.99% loan interest would be 1.49%. The resulting profit can be returned to members. Even though it is clear that increasing fixed deposits benefits members more, a few self-interested individuals are engaging in such disruptive activities. We, the governing body of the society, earnestly request such individuals to refrain from spreading false information to fixed deposit holders. Instead, we urge everyone to promote the good work of the society and encourage members to invest their surplus funds in fixed deposits. This will lead to the growth of the society and greater financial benefit.

With regards

Management Committee

Visakhapatnam

Date : 27-05-2025

N.A.D. Civil Employees Co-op Society Ltd. No.B1152 VIZAG

Secretary : K. APPALA RAJU

President : K. SURI REDDY